కోపంతో చిందులు తొక్కుతున్నాడు వెంకట్రామయ్య.

'పిల్లనిచ్చుకున్నవాళ్ళకింత అహంకారమా?'

'ఏమయిందండీ ?' — మొగుడెందుకు విరుచుకుపడుతున్నాడో, అది వివరిమిదో తెలియని పార్వతమ్మ అయోమయంగా అడిగింది.

'అదేనే ! నీ వియ్యాలవారు.'

'వాళ్ళేంచేశారు ? పెట్టుపోతలవీ సక్రమంగానే జరిగాయిగా.'

పదిమంది బలగంతో, మందీమార్బలంతో వింతో మర్యాదగా తన అత్తగారి హోదాని నిలబెట్టిన వియ్యాలవారి మీద ఆవిడకి ఇసుమంత కూడ ద్వేషంలేదు.

పైగా గడియకోసారి 'వదినగారూ ! బోర్నవిటా తీసుకుంటారా ?'

'అత్తయ్యగారూ ! కూల్ డ్రింక్ తాగుతారా ?'

'అక్కయ్యగారూ ! మరో స్వీటు తినండి.'

'అమ్మమ్మగారికి ఉప్మాలో జీడిపప్పులన్నీ ఏరి కాస్త ఎక్కువగా వెయ్యండి వదినా !'

ఇలా రాచమర్యాదలతో ఊదరగొట్టేసారు పెళ్ళికూతురి మేనత్తలు, వదినలు, మేనమామలు, అక్కయ్యలు, పెత్తల్లి, పింతల్లి, వారి భర్తలు.

నిజంగా అంత బలగం ఉండబట్టే ఎక్కడా తమ చేత చిన్నమాట పడకుండా అగ్గగ్గలాడుతూ, పెళ్ళిపందిరంతా తెగ హడావుడిగా తిరుగుతూ ప్రతీ ఒక్కరూ తమ యింట్లో పెళ్ళిలా, నోట్లోమాట నోట్లో ఉండగానే అడిగిందల్లా ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు.

పెళ్ళికూతురు పెత్తండ్రులు, మేనమామలు—పెద్ద ఆఫీసర్లు, ఆ హుందా, మర్యాదా, మన్నన, మంచితనం తను ఇన్ని పెళ్ళిళ్ళు చూసిందిగానీ ఎక్కడా చవిచూడ లేదు.

అందుకే పార్వతమ్మగారికి వాళ్ళంతా తమ ఇంట్లో వాళ్ళలా అనిపించారుగానీ, ఆడపెళ్ళి వారిలా అనిపించలేదు.

పైగా పెళ్ళికూతురికి ఎంతెంత విలువైన కానుకలు చదివించారో ! అవన్నీ వియ్యాల వారికే ఉండిపోతాయి. అది వేరే విషయం.

అలాంటి వియ్యాలవారిమీద పెళ్ళి జరిగిన నెల్లాళ్ళకి ఇలా భర్తగారు ధ్వజమెత్తడం ఓతరామూ నచ్చలేదు, పార్వతమ్మకి.



'పెళ్ళి అయి నెల్లాళ్ళు తిరక్కుండానే నా మొహం మర్చిపోయాడా నీ కోడలు మేనమామ ? ఎంత ఆఫీసరయితే మాత్రం అంత గర్వమా ?'

మరోగ్లాసు తీసుకొచ్చి, చల్లారబెట్టిన కాఫీగ్లాసు భర్త కందించింది పార్వతమ్మ.

'అబ్బబ్బ ! ఇందాకట్నుంచీ వింటున్నాను. అసలు సంగతి చెప్పక ఆ కోపం ఏమిటి ? విషయం నాతో చెప్పొచ్చుకదా ? అయినా సంగతేమిటో చెప్పకుండా అడిగింది సాధించు కోవడం మీకు మొదట్నుంచీ అలవాటేగా' సాగదీసింది పార్వతమ్మ.

తన పెళ్ళయిన కొత్తలో [illegible] పట్టుతాపితాల కోసం, [illegible] మొగుడుగారు అన్యాయంగా తన తల్లి దండ్రులను సాధించి [illegible] ఆవిడజన్మకు మర్చిపోదు. [illegible] మర్చిపోయినా, అందుకే [illegible] వచ్చి నప్పుడల్లా మొగుడ్ని దెప్పిపొడుస్తూనే ఉంటుంది.

అసలే ముక్కోపి అయిన వెంకట్రామయ్య గారు మరి చిటపట లాడిపోయాడు. అసలు సంగతి నిజంగానే మర్చిపోయి,

'అబ్బో తెగ పెట్టేసారులే మీ వాళ్ళు —

అల్లుడిచేత ముష్టెత్తినట్లు ముప్ఫైసార్లు అడిగించుకుని! కొన్న మూడు నెలలకే ముక్కలయిపోయింది ఎంత ఏడుస్తూ ఇచ్చారో ఏమోగాని— ఆ సైకిలు!'

“అవును మరి తమరిగారికి సైకిలు తొక్కడం రాకపోయినా అత్తారిని పీడించాలని తీసుకుని దానిమీద అభ్యాసం మొదలెడితే ఏమవుతుంది ? చెట్టుకు గుద్దేస్తే ముక్కలవక ముద్దెట్టుకుంటుందా ? మీరు తగిలించుకున్న దెబ్బలకి చాకిరీ చెయ్యలేక చచ్చాను. అయినా అత్తారసేసరికి అంత లోకువ కాబోలు, మా వూరి పాలవాడు వెంకన్నతో గడియ గడియకీ వాళ్లకి బెదిరింపులు పంపేవారుగా మీ అమ్మానాన్నా— ‘అబ్బాయికి అది కొనక పోతే పంపేస్తాం' అంటూ, అదంతా మర్చి పోతాననుకున్నారు కాబోలు” — కొంగు కళ్ల మీదికి పోయింది పార్వతమ్మకి.

వెంకట్రామయ్యగారికి తెలివొచ్చి చల్లబడి పోయారు.

‘అబ్బ ఊరుకోవే బాబూ ! మనం అత్తా మావలమయినా నీ అత్తారి సంగతులు మర్చిపోవు. అసలు సంగతొదిలేసి ఎక్కడికో కొట్టుకుపోయాం.'

‘అదే నేనంటున్నదీను.'

‘అదేనే! కొత్తకోడలు నిర్మల పెద్ద మేనమామ కనిపించాడు ఇందాక బజార్లో. తెలియనట్టు మొహం తిప్పుకుపోతే ఒళ్ళు మండుకునచ్చింది. మర్చిపోయాడేమో అనుకో డానికి పెళ్ళి జరిగింది ఈ మధ్యనేగా.'

అద్దెకివ్వబడును

...'బాగుంది. అతగాడు కాదేమో! మీకసలే చత్వారం. ఎవరిని చూసి ఎవరనుకున్నారో ఏమిటో.'

‘ఏమేవ్, నీకు రాచమర్యాదలు జరిపారని తెగ వెనకేసుకు రాకు వియ్యాలవారిని. వాళ్ళకి కళ్ళు నెత్తిమీదికొస్తాయి. నేను బాగానే గుర్తుపట్టాను. పైగా పెళ్ళినాటి ఉదయం మేము పేకాట వేసాం కూడాను. చెంపమీద ఆ ఉలిపిరికాయ— ఎలా మర్చిపోతాను? నేను మరీ ముసలాడ్ని అయిపోలేదేవ్!'— కొంటెగా చూసారు పార్వతమ్మ.

‘బాగానే వుంది సంబడం. ఇద్దరు కొడుకులకి పెళ్ళిళ్ళయాయి. తాతగారుకూడా కాబోతున్నారు. మీరు ముసలివారెందు కవుతారు? నేను ముసలిదాన్ని. సర్లెండి నిర్మల మేనమామ ఏదైనా హడావుడిపనిమీద వెళ్తున్నారో ఏంటో.'

‘ఎంత హడావుడి అయితే మాత్రం మేన గోడలి వియ్యాలవారిని పలకరిస్తే కొంప లంటుకుపోతాయా? కనీసం ఓ చిరునవ్వయినా నా మొహాన్న పడేయచ్చుగా, ఊహూ ! కనీసం గుర్తుపట్టనట్టే వెళ్ళిపోయాడు. నేనేం చిన్న పిల్లవాడినా ఆయన వెంట పడడానికి? పైగా కుర్రాడిలా వేషం మార్చాడు ఛీఛీ! పెద్ద మనిషి తరహాయే లేదు. ఆఫీస రయినా పెళ్ళిలో— చక్కగా పెద్దాపురం పిల్కు పంచెతో లాల్చీతో ఎంత హుందాగా

సామ్యం

ఈ రోజుల్లో
పదవి,
పలుకుబడి
కవల పిల్లలు.
చదువు,
సంస్కారం
సవతి పిల్లలు.

— జ్ఞానంగారి శ్రీహరి

ఉన్నాడు. ఇందాక బజార్లో చూసానా? ఆ జులపాలు, గడ్డం ఎప్పుడు పెంచాడో? పైగా టైట్ పాంటూ. సరేలే అసలు పలకరించక పోవడమే మంచిది. కుర్ర వేషాలు అన్నీ '

‘పోనిద్దురూ మనకి కోడలు పిల్ల, వాళ్ల అమ్మా నాన్నా ముఖ్యంగానీ వాళ్ల బంధువులు కాదుగా. అతను ఎవరయితే మనకేం పైగా మీ గుర్తింపుమీద నాకంత నమ్మకం లేదు లెండి. మన పెళ్ళయిన కొత్తలో మా తమ్ముడి పెళ్లి కెళ్లినపుడు పెళ్లి పందిట్లో నేననుకుని మా కనకం భుజంమీద చెయ్యి...'

‘అబ్బబ్బ! గొంతు తడారిపోయింది, కాస్త మంచినీళ్ళు తెచ్చిపెడుదూ!”

* * *

‘వదినగారూ! అటు చూడండి ఆ ఎర్ర పట్టుచీరావిడ మీ రెండో అన్నగారి భార్య కదూ!'— పార్వతమ్మ పట్టుచీరావిడకేసి చూపుడు వేలు సారించింది.

ఆ వేలు— అది బుల్లెట్‌లా కనిపించింది సావిత్రమ్మకి. గతుక్కుమంది మనసులో పట్టుచీర శాల్తీని చూసి

కూతురు నిర్మల నీళ్లోసుకుంటే సూడిద లిచ్చి తీసికెళ్లడాని కొచ్చింది వియ్యాలవారి యింటికి. నిర్మల అత్తగారు, మావగారు మరీ బలవంతం చేస్తే వాళ్లతోపాటు వాళ్ల స్నేహితులింట్లో పెళ్లి కెళ్లింది సావిత్రమ్మ.

‘మరి ఆ ఎర్ర పట్టుచీరావిడ తన అన్నగారి భార్య అంటుందేవిటి సుజన తల్లి— అదే— పెళ్లికూతురి తల్లి. పోనీ మీరూ వాళ్ళ బంధువు లనుకోవడానికి ఒక కులం కూడా కాదు. మనిషిని పోలిన మనిషంటారా ఏమిటి?'

సావిత్రమ్మ గుండెలో రైళ్ళు పరిగెట్టడం మొదలెట్టాయి. ‘ఎంత పనయింది? వీళ్ళు ఇక్కడ దాపురించారేమిటి? తాము చేసిన పని



అవకాశ వాదం

అవకాశం లేక గానీ
యింకా అంతైనా
ఆక్రమించేది, ఆకాశం !
పచ్చి అవకాశ వాదానికి
యిదే కదా
ప్రథమ సాక్ష్యం !

— వీయస్సెస్పీ కవిత

వియ్యాలవారికిప్పుడు తెలిస్తే ఎంత అప్రతిష్ఠ? రామ రామ? పెళ్లికి అయిన అప్పు ఎలాగూ అయింది మరో పది వేలు ఎవరి కడుపో కాళ్లో పట్టుకుని తెస్తే పోయేది ఇప్పుడీ ఆపద చుట్టుకోకపోను. అయినా ఈ ప్రయోగం మనింట్లో వద్దండి అంటే ఆయన విన్నారు కాదు డబ్బు కక్కుర్తి వాళ్లు అనుకుంటే ఏంకాను? అయ్యో భగవంతుడా'— ఆఖరి మాట అప్రయత్నంగా బయటకొచ్చేసింది సావిత్రమ్మకి.

కారణం? ఎదురుగా మరో శాల్తీ కనిపించడం? 'వాళ్లెంత ఆనందంగా స్వంత వాళ్లలా కలిసిపోతున్నారు? పెళ్లికూతురి అక్కలాగే ఉందావిడ.'

'ఏమయింది వదినగారూ!' పార్వతమ్మ గాభరా పడింది సావిత్రమ్మ నిస్ప్రాణగా కూలబడడం చూసి.

'నీరసంగా వుంది. ప్రయాణం బడలిక. నేనూ, నిర్మల ఇంటికెళ్లిపోతాం, కాసేపు పడుకుంటే కళ్లు తిరగడం తగ్గుతుంది. నిర్మలకూడ వట్టిమనిషి కాదుకదా ఎక్కువ సేపు కూర్చోలేదు.'

'అయ్యో పదండి నేనూ వస్తాను పెళ్లి అయిపోయింది కదా'

'వద్దండీ మేము వెళ్ళిపోగలం'— ఎలాగో కూతురి చెయ్యి పట్టుకుని పెళ్లి పందిట్లోంచి బయట పడింది సావిత్రమ్మ.

బయటకొచ్చాక 'నిర్మలా' అంది ఏదో చెప్పబోతున్నట్టు ఫక్కున నవ్వింది నిర్మల.

'నీ అవస్థ నా కర్థమయిందమ్మా, ఇక్కడి కొచ్చాక నేనూ ఈ సమస్యను అడపా దడపా ఎదుర్కొంటూనే ఉన్నాను. మావగారికి కూడ ఒకటో రెండో శాల్తీలు తగిలాయి. ఓరోజు అత్తగారి మీద ఇంతెత్తున ఎగిరారుట మన మావయ్య తనని పలకరించలేదని. సరేగాని అమ్మా! మావగారి ఫ్రెండ్స్ అంటే సుజన నాన్నగారు కూడ మన ట్రిక్కే ప్రయోగిస్తున్నట్టున్నారు. పాపం సుజన' అంటూ మళ్లీ నవ్వింది నిర్మల.

'నీకు నవ్వేలా వస్తోందే నిమ్మీ! నాకు ప్రాణాలెగిరిపోతున్నాయి.'

"నాకూ మొదట్లో ఎగిరిపోయాయమ్మా! కానీ నేను తెగించి ఓ రోజు మీ అల్లుడు గారితో చెప్పేసాను—లేకపోతే రోజుకో శాల్తీని 'మీ బావ ఇదుగో, మీ పెదనాన్నిదిగో' అంటూ ఇంటికి తెస్తారేమోనని. ఓ రోజున మీ మేనత్త కొడుకంటూ ఓ హిప్పీని పట్టుకొచ్చారు. అతగాడు నన్నుచూసి తెగ మెలికలు తిరిగిపోయాడు. ముందు భయంవేసినా తర్వాత సర్దుకుని ఎలాగో మాట్లాడి పంపేసాను. అదేరోజు రాత్రి ఆయనతో అసలు సంగతి చెప్పేసరికి పగలబడి నవ్వారనుకో. ఆ హిప్పీ నా పెళ్లిలో ఆయనతో తెగ జోకులేసి ఆయన మనసులో ముద్ర పడిపోయాట్ట. అందుకని ఆ రోజున బజార్లో కనబడగానే చటుక్కున 'అన్నగారూ' అంటూ భుజం చరిచేసి ఇంటికి పట్టుకొచ్చేసారు బలవంతంగా. మా మావగారికీ ఇలాంటి అనుభవమయింది గానీ వాళ్లకి తెలియదు పాపం!"

'ఇప్పుడెలాగే' సావిత్రమ్మకి నవ్వు రావడం లేదు.

'ఏం ఫరవాలేదమ్మా! మా అత్తగారు చాల మంచిది. ఏమీ అనుకోరు. అయినా మనలాంటి మధ్యతరగతి కుటుంబాలేం చేస్తాయమ్మా? భేషజం కావాలి. నలుగురిలో చిన్నతనం పడకూడదు. ఖర్చుపెట్టలేం, నిజంగా ఇది కనిపెట్టిన వాళ్లకి దణ్ణం పెట్టాలి'

అన్నంతిని నిశ్చింతగా నిద్రపోయింది నిర్మల. సావిత్రమ్మకి నిద్రపట్టలేదు. అలా నిద్రపట్టక దొర్లుతుంటేనే పెళ్లినుంచి తిరిగొచ్చిన వియ్యంకుడి మాటలు చెవిన బడ్డాయి ప్రక్కగదిలోంచి

'ఇది విన్నావా పార్వతీ! ఎంత విడ్డూరమో! మా విశ్వేశ్వరం కూతురు — అదే సుజన పెళ్లిలో మనం చూసిన పెళ్లివారు అసలు పెళ్లివారు కాదుట.

'అంటే ?'

'అంటే ఆ అతిధుల్ని అద్దెకు తెచ్చుకున్నారట. వాళ్లంతా నిజంగా విశ్వేశ్వరానికీ, సుజనకీ ఏమీ కారుట.

'ఆ!'—నోరు తెరిచింది పార్వతమ్మ.

'అవునే! పెళ్లి సామాన్లు అద్దెకు తెచ్చుకున్నట్టే అతిధుల్ని కూడ అద్దెకిచ్చే కంపెనీలున్నాయట. వాళ్లు మన బంధువుల్లా కలిసిపోయి నటిస్తారట మగపెళ్లివారిముందు. ఏమాత్రం పొరబాటూ లేకుండా హుందాగా, మర్యాదగా నటిస్తారట. దానికి కొంతడబ్బు ఛార్జి చేస్తారట. ఇందాక పెళ్లిలో చూసాం కదా ఎవరయినా వాళ్లు పెళ్లికూతురికేమీ కారంటే నమ్మగలమా ?'

'నాకేమీ అర్థం కావడంలేదు. ఎందుకీ అతిధులు ?'



ధర్మపథం



బులుసు వేంకటరమణయ్య

మ త సా మ ర స్యం

మతాలు ఎన్నో ఉన్నాయి. వాటి మార్గాలు వేరయినా గమ్యం ఒక్కటే! అదే భగవంతుడు! ఇన్ని మతాలు ఎందుకు వచ్చాయని కొంచెం ఆలోచిస్తే, కారణం తెలియకపోదు.

మానవుల స్వరూపం వేర్వేరు విధాలుగా ఉంటున్నట్లే స్వభావం కూడా విభిన్నంగా ఉంటుంది. వారి ఆలోచనలు కూడా పలురీతుల ఉంటాయి. మతం అంటే ఏమిటి ? సమ్మతమైనది మతం. ప్రతిభావంతులైన ప్రవక్తలు లోకహితం కోసం చెప్పినసూక్తులు సిద్ధాంతాలై విభిన్నమతాలకు దారి తీశాయి. అందువల్లనే హిందూ, మహమ్మదీయ, క్రైస్తవాది మతాలు ఏర్పడి ప్రచారాన్ని పొందాయి. ఇందులో ఏది గొప్పది ? ఏది తక్కువది ? అనే ఆలోచనకే అవకాశం లేదు. అన్నీ సమానమైనవే! కాని తమ తమ మత ప్రచారం కోసం సంకుచిత బుద్ధి కల కొందరు ఇతర మతాలను కించపరచి, దూషించడం వల్ల మత కలహాలు ఏర్పడడం, ఉద్రిక్తులైన ఆయా మతాలవారు పోట్లాడుకోవడం జరుగుతున్నది. కొన్ని సందర్భాంలో హత్యలు కూడా జరుగుతున్నవి. మతాభినివేశాలు అనైక్యతకు కారణమవుతూ సుఖజీవనానికి, దేశ పురోగతికీ అడ్డంకులవుతూ ఉన్నవి.

ఒకే మతానికి చెందిన వారిలో కూడా ఐకమత్యంలేదు ఆ మతంలోనే అంతర్భేదాలు— వేర్వేరు సిద్ధాంతాలు ఏర్పడి ఐక్యతకు భంగం కలిగిస్తున్నవి. "మనమంతా ఒకటే" అనే భావం ఉన్నప్పుడు "అన్ని మతాలు ఒక్కటే" అనే అభిప్రాయం ఏర్పడాలి ఒక మతంవారు మరొక మతంవారిని తక్కువగా చూడకుండా గౌరవించాలి. మత సంబంధమైన వారి ఉత్సవాలలో వీరూ, వీరి ఉత్సవాలలో వారూ పాల్గొనాలి. అలా జరిగితే పట్టుదల ఉన్న వారు కూడా సడలిపోతారు వారి ప్రయత్నాలు సఫలం కావు. ప్రజాజీవితానికి భద్రత కలుగుతుంది. మత తత్త్వాన్ని గుర్తించిన వారెవ్వరూ ఇతర మతాలను దూషించాలనీ, ఇతర మతస్థులను హింసించాలనీ చెప్పరు. అందరూ శాంతికాములై ఉండాలనేదే వారి ముఖ్య ప్రబోధం.

దేశాభ్యున్నతికి మతసామరస్యమే ప్రధానం.

అద్దెకివ్వబడును

'ఓసి వెర్రిమొహమా! డబ్బు ఖర్చు తగ్గడానికే. అంతంత దూరాల్నించి బంధువుల్ని రానుపోనూ ఛార్జీలిచ్చి రప్పించడం, వాళ్ళకి పెట్టుపోతలు — ఇవన్నీ అనవసరం ఖర్చులు కదా! మరి ఒక్క బంధువూ లేకుండా దిక్కుమాలిన వాళ్ళలా పెళ్ళిచేస్తే మగపెళ్ళివారి ముందు భేషజమే! అందుకే కొన్ని ఊళ్ళలో అతిధుల్ని అద్దెకిచ్చే కంపెనీలు వెలిసాయట. ఆ మధ్య పేపర్లో 'రాజస్థాన్‌లో ఇలాంటి కంపెనీలున్నాయని' చదివినప్పుడు నమ్మలేదుసుమీ! కానీ ఇవాళ కళ్ళారా చూసి నమ్మక తప్పింది కాదు!

'బాగుంది, మరి వాళ్ళంత ఖరీదైన బహుమతులు చదివించారు ఖరీదైనబట్టలు కట్టుకున్నారు.'

అవి కూడ కంపెనీయే అద్దెకు పన్నాయి చేస్తుందిట. అవునూ నిర్మల ఫోంచేసిందా? అక్కయ్యగారు నిద్రపోయారా ఆవిడ ఒంట్లో ఎలావుంది ?'

పార్వతమ్మకి నవ్వు ఆగింది కాదు. 'కొంపదీసి తమ వియ్యాలవారు కూడ ఇలాంటి అతిధుల్ని...'

తలా – తోక

సినీతార వయస్సుకి
వడ్డీలేని అప్పుకి
ఎదగని గొర్రెతోక వుంది!
తెలుగు సినిమాలకి
ఎన్నికల వాగ్దానాలకి
తలా—తోక లేనేలేవు!!

— మల్లిడి సత్తిరెడ్డి

సావిత్రమ్మ మొహం గుర్తుకొచ్చి జాలి, నవ్వుకూడ కలిగాయి పార్వతమ్మకి. ఆ నాడు పెళ్లిలో చదివించిన వస్తువులు గురించి నిర్మల ఎప్పుడూ మాట తప్పించడం గుర్తొచ్చిందామెకి.

కోపం రాలేదావిడకి. తన కూతుళ్ల పెళ్లిళ్లు కళ్లముందు మెదిలాయి. 'త్వరగా వాళ్లకీ మూడుముళ్లూ వేయించాలి' అనుకుంటూ వియ్యపురాలిని పలకరిద్దామని లేచింది.

కానీ అప్పటికే ముఖం కన్పించకుండా నిండా ముసుగేసుకుని గాఢంగా నిద్రపోతున్నట్టు ఊపిరి పీలుస్తూ కన్పించింది సావిత్రమ్మ—పార్వతమ్మకి.

గదిలో లైటార్పి, తలుపు చేరవేసి నవ్వుకుంది ముసి ముసిగా పెళ్లిళ్లు కావలసిన ఇద్దరుకూతుళ్లున్న పార్వతమ్మ.